ఎర్ర దయ్యాలు

క్రోటినాయ్డుకి కృతయుగంనాటిది ఓ కోటు వుంది. ముందుభాగాన చినుగుల్లేని రెండు తెల్లచొక్కాలున్నాయి. మోకాళ్ళదిగని రెండు ధోవతులున్నాయి, డిప్పలాంటి తలపాగా వుంది. వరసలవారీగ్గా, సప్త సంతానం వుంది. చప్పున కనికూర్చొనే సామర్థ్యంగల సాధ్వి యిల్లాలు వుంది. ఉబ్బసపు దగ్గుతో ఊరూ నాడూ కాచే వృద్ధమూర్తి తండ్రి వున్నాడు. అన్నిటికంటె ముఖ్యం — అతని ఉద్యోగధర్మాని కుపకరించగల పొన్నకాయలాంటి తలకాయ వుంది. ఐతే దానికి ఆలోచించే పనిమాత్రం లేదు. కోటినాయ్డు బ్యాంకీలో గుమాస్తాగా ప్రవేశించటమూ, అతగాడి పొన్నకాయలోనించి ఆలోచనాశక్తి నిష్క్రమించటమూ, యించుమించు ఒకేసారి జరిగాయి. యిప్పుడు కోటినాయ్డు శరీరమంతా ఆలోచనతో కాదు. అలవాటుతో జరిగిపోతుంది.

కోటినాయ్డు రోజూ 10 గంటలకు ఆఫీసుకు వెళ్తాడు. అతను వెళ్ళడు. కాళ్లే అలవాటుకొద్దీ అలా వెళ్లిపోతాయి. శరీరం కుర్చీలో కూలబడుతుంది. నోరు కూడికలు కూడేస్తుంది. వేళ్ళు బర బరా కొత్త రూపాయల నోట్లు తిప్పేస్తాయి. మానేజరు పెట్టే చీవాట్ల భారానికి

తల దానంతటదే, క్షణంపాటు వంగుతుంది. కాలం గడి చినకొద్దీ కళ్ళు గోడగడియారంవంక చూస్తాయ్. సాయంత్రం 6 గంటలకల్లా ఆ యాతనా శరీరం బండెడు రికార్డులు చంకబెట్టుకుని కొంపజేరుకుంటుంది. అదీ! కోటి నాయ్డు వరఫ్ మెషిన్ దినచర్య.

ఐతే ఆరోజున కోటినాయ్డు వరప్ మెషిన్‌కి ఏదో ఉపద్రవం కలిగింది. 7 గంటలకు కాకుండా, ఆరు న్నర గంటలకే కొంపకి చేరింది. భార్య యింట్లో సరుకు ల్లేవని తిడితే ఎదురు తిట్టలేదు. కొంపలో 'గీ 'బా' లకు జడిసి షికారుకని దూరంగా పారిపోలేదు. ఏమిటో పుట్టి మునిగిపోయినట్టు అలవాటులేని ఆలోచనకి తెగబడ్డది.

బ్యాంకిలో చేరిన పదిహేనేళ్ళ తర్వాత తొలి సారిగా ఆరోజే అతని తలలో ఆశ్చర్యం కాస్త చోటు చేసుకున్నది. ఆ సాయంత్రంనుంచే అతని తల ఆలోచ నల్తో ఉక్కిరి బిక్కిరైపోతోంది. సమాధానాలురాని సవా లక్ష సందేహాలతో సతమత మౌతోంది.

ఆవేళ సాయంత్రం 4 గంటలకు టేబులు మీదకు నోటీస్ బుక్ వచ్చింది. 5 గం. కల్లా గుమస్తా లంతా మీటింగుకు రావాలంట. 'ఆఁ? అదివరకల్లా ఆఫీస్ టైము అయినాకకూడా దేకించుకునే మానేజరు ఈనాడు అరగంటముందే పని వదలమంటున్నాడే?'

మీటింగు చూచాక కోటినాయుడికి మరింత ఆశ్చర్యమయింది. అదివరకెప్పుడూ తాను మానేజరు దగ్గరకు వెళ్లినా, మానేజరు తనదగ్గరకు వచ్చినా తానే నిలబడేవాడు. యీ పూట తనకంటే దిగువమెట్టు గుమాస్తాలు సైతం కూర్చొని వుండగా మానేజరు చేతులు గట్టుకొని నిలబడి మాట్లాడుతున్నాడు.

ఎర్రదయ్యం ప్రపంచాన్ని పట్టి పీడించబోతుందట. అది ముఖ్యంగా కష్టపడి సంపాదించుకొనే వాళ్లని ముందు పడుతుందట.

'తనను పట్టటానికీ వీలుందన్నమాట-' నాయ్డుకి భయం వేసింది.

ఆ భూతం పట్టినవాళ్లకు సంతృప్తివుండదట.

తనభార్య ఎప్పుడూ "ముష్టిజీతం. మూన్నాళ్ళకే చాలద'నటం జ్ఞాపకంవచ్చి హడలిపోయాడు.

అది పట్టినవాళ్లు 'ఊరేగింపులు-సారేగింపులు' అని సిగ్గువిడిచి బజార్న పడతారట.

"ఛీ! అసహ్యం" అనుకున్నాడు.

పరువు విడిచి 'అవికావాలి - ఇవికావాలి' అని కేకవేస్తారట.

"పరువు తక్కువ - అవమానం." అనుకున్నాడు.

యీ భూతానికి ఎక్కువగా చిరుగుగుడ్డలు మురికి గుడ్డలూ అభిమాన స్థలాలట.

కోటినాయ్డు అప్రయత్నంగా గడ్డం తవిడి చూచుకున్నాడు. చొక్కా చినుగులు చూసుకుంటేగాని అనుమానం తీరేటట్టులేదు. కోటి గుమస్తాలకు కూడ కన బడని ఆ చినుగులు ఎర్రదయ్యానికి కనబడతాయా? ఏమో! గప్ చిప్‌గా వెతుకుతున్నాడు. యింకా అను మానం తీరక ఆ డిప్పతలగుడ్డకూడా తీసి చూచాడు.

యీ భూతం ప్లేగులా వ్యాపిస్తుందట. యిది పట్టినవాళ్లు పని చెయ్యరట. సమ్మెలు చేస్తారట. సమ్మె లతో ఉన్న పనికాస్తా ఊడుతుందట. యిలా ఎన్నో చెప్పాడు. యీ భూతాన్ని మొదట్లోనె వదిలించుకోవా లట. ముదిరింతర్వాత తుపాకి కాల్పులకు కూడా లొంగదట. — యెవరికి వాళ్లే జాగ్రత్తపడమన్నాడు. తాము కూడ యెంతైనా ఖర్చుపెట్టి యీ భూతాన్ని వది లించటానికి తిప్పలుపడతామని ముగించాడు.

ఏ గుమస్తాకైనా జబ్బుచేస్తేనే శెలవు యివ్వని యీ మానేజరు యెంత డబ్బయినా యె -- ఖర్చు పెడ తాడూ?

"కలకత్తాలో బ్యాంకు గుమస్తాలు సమ్మె చేశారు. అందుకూ యీ హడావుడి" అన్నాడు నాగే శ్వరరావు.

యిది ప్లేగులా అంటుకొంటుందా? అంతా కొంపా గోడూ వదిలి వూరు బయటికి చేరాల్సిందే!'' వెంటబడ్డాడు నాయుడు.

''యీ భూతం పట్టితే బాగానే వుందుము. మన కేమయ్యా? యీ భూతాన్ని నాశనం చేయాలంటు న్నారే! వాళ్లు మాత్రం, యీ వూరేకాదు. దేశమే వదిలిపెట్టక తప్పదు.''

కోటినాయ్డుకేమీ అర్థంకాలేదు. కాళ్లు దారి తీసిన విధంగా కొంపకు చేరి, నవారు మంచం మీద కూలబడ్డాడు. అదికాస్తా 'పుట పుటా' రావాల్తో తెగి వూరుకుంది. సగానికిపైగా అందులో దిగబడిపోయాడు.

భార్య ''తెచ్చేదీ పెట్టేదీ లేకపోయినా అలా తెగ్గొట్టి నాశంచేస్తావేం?'' అంది సంజ అంట్ల గల గలకి తోడుగా —

కోటినాయ్డు తుళ్లి పడ్డాడు.

''ఆ భార్యకు అంతకుముందే ఆ భూతం ఆవ రించింది. ప్లేగులాగ తన నెలాగు లంకించుకుంటుంది; యిక తర్వాత చినుగు గుడ్డలూ, మురికి గడ్డమూ, వుండనే వున్నాయి; పట్టుకు వేళ్లాడటానికి'' — అనుకున్నాడు.

'ఊరేగింపులూ సారేగింపులు' అని తాను గూడ బజార్న పడాలి కాబోలు. నవ్వుకున్నాడు. 'ఛీ, ఛీ' అంటూ ఆ దృశ్యాన్ని తలచుకొని కృంగిపోయాడు.

అలానే ఆలోచిస్తూ ఎప్పుడు తిండితిన్నదీ మరచిపోయాడు. రోజూలాగ రికార్డు ముందువేసుకుంటే పనిసాగలేదు.

'లాభంలేదు. ఎర్రదయ్యం అంటుకొంది. యిక తాను పనిచెయ్యడు. సమ్మెచేస్తాడు. ఉద్యోగం కాస్తా ఊడుతుంది. యీ గంపెడు సంసారమూ బజారు కెక్కుతుంది. ఎలాగం?'

'తన భార్యనించే తనకీ భూతం ఆవరించింది. ముందు తన భార్యకీ భూతాన్ని వదిలించాలి. ఎలాగా?'

భార్య దగ్గరికి వెళ్లాడు. నిద్రలేపుతున్నాడు. ఆమె విసుక్కొంటోంది. 'చాల్లే, యీ వున్న సంతానం చాలకనా! తెచ్చేదీ పెట్టేది లేకపోయినా —'

కోటినాయ్యు తిరిగి వులిక్కిపడ్డాడు. ఆ భూతమే అలా ఆవిడచేత పలికిస్తోంది. ఆ 'జీతం చాలదు' అన్నదే ప్రమాదకరమైన లక్షణం. భార్యను తిరిగీ తిట్టాడు. లోలోపలే.

''చూచావూ. ఇప్పుడు ఎర్రదయ్యం దేశంలో తెగతిరుగుతోంది. అది ప్లేగులా చరచరా పాకుతోంది. అది పట్టినవాళ్లు ఎప్పుడూ 'డబ్బు చాలద'నే అంటుంటారు. చూచావూ? ఆమాట ఎప్పుడూ అనేది నీవే. నీకే ఆ భూతం పట్టింది.''

'నీకేంపట్టలా?'

'నాకు పట్టేటట్టే వుంది?'

'చాల్లే పడుకో - ఉన్నమాటంటే భూతమా ఏమిటి? డబ్బు చాల్తోందా?'

'ఆమాటే - అదే... ఆ భూతం చినిగిన గుడ్డలు, మాసిన గడ్డాలు పట్టుకొని వేళ్లాడుతుంది-'

'నాకుగడ్డం లేదు; నీపుణ్యమాంటూ గుడ్డలూ లేవు. కాని పోయిపడుకో - యీభాగ్యానికేనా? వరహాలాంటి నిదర చెడగొట్టావూ!.

''ఎర్రిభూతం పట్టినవాళ్లు పనిచెయ్యరు. జీతం ఎక్కువ కావాలని సమ్మె చేస్తారు.''

'అది పట్టినా బాగేపడిపోదుం - జీతంఅన్నా పెరుగుతుందేమో—'

'హరి! హరీ!' కోటినాయ్డుకి అయోమయమయింది. 'ఆ భూతం పట్టినా బాగుపడేపోదుం- జీతం అన్నా పెరుగుతుందేమో?' భార్యఅన్నదే తిరిగీఅన్నాడు.

నిజానికి తిట్లుతినకుండా యింటివాడికి అద్దె యిచ్చిన నెలంటూ లేదు. చాకలివాడు గుడ్డలు మురగబెట్టకుండా తెచ్చిన వారంలేదు, నెలలేదు. ఫైనులేకుండా పిల్లవాడి కెప్పుడూ జీతంకట్టలేదు. అప్పుచేయకుండా గడచిన నెల అంతకన్నాలేదు. జీతం యీలాగేవుంటే, ధరలూ అప్పులూ అలా పెరుగుతూనేవుంటే, యిప్పటి

దాకా పరువుమాత్రమే తీస్తున్న అప్పులవాళ్లు ఎప్పుడో బజార్లో నిలబెట్టి ప్రాణమే తీస్తారు.

ఇలా ఆలోచిస్తుంటే దడ ఎక్కువయింది. సాయంత్రం మానేజరన్నాడు 'యీ భూతంపట్టిన వాడికి సంతృప్తి వుండదు' అని – తనకూడా భూతంపట్టిందా ఏమిటీ?

'యీ భూతం పట్టినవాడు పనిజెయ్యడు– సమ్మెచేస్తాడు.'

నిజమే. తాను రాత్రి రికార్డు ముందువేసు కూర్చున్నాడేగాని ఏమీ చెయ్యలేదు– అహా! వుద్యోగం కాస్తా వూడుతుంది. సంసారపుగోలా, అప్పులవాళ్ళ మొహాలూ చూడలేక తాను ఉరిబోసుకు చస్తాడు.

'యీ భూతం– పట్టినట్టు తెలుసుకోలేనంత సూక్ష్మంగాపడుతుంది' అన్నాడు మానేజరు.

'అదికాస్తా జరిగేపోయింది. నన్ను భూతం పట్టనేపట్టింది. నేనే తెలుసుకోలేకపోతున్నాను' అనుకున్నాడు.

కన్ను మూస్తే కలలు – ఒకటే కలలు

తాను బజార్లో నిలబడ్డాడట. పాకీవాళ్లూ, ఫ్యాక్టరీవాళ్లు అంతా ఊరేగింపుచేసుకుంటూ పోతున్నారంటం 'జీతాలు పెంచాలి' అని కేకలుబెడ్తున్నారట.

విద్యార్థులుకూడ వున్నారట. 'విద్యార్థులకు జీతాలు తగ్గించాలి' అని కేకలుపెట్టేవాడు తనకొడుకేనట. విద్యార్థుల కెవరికి చినుగుగుడ్డలు లేవట. తన కొడుక్కు మాత్రం మాసేందుకు గడ్డంలేదుగాని, చినుగుగుడ్డ లున్నాయట. తన వూరికాపు అంకమ్మ అందులో వున్నాడట. ఆడవాళ్లుకూడ వున్నారట. సప్తసంతా నంతో తన భార్యకూడ వుందట. అందరికి చినుగుగుడ్డ లున్నాయట. ఆడవాళ్ళకుక్కూడ మాసిన గడ్డాలున్నా యట. భార్య తనని రమ్మంటోందట. తాను ఎంత యెడంగావుంటే అంత మంచిదని వెనక్కు-వెనక్కు పారి పోతున్నాడట. ఎలాగో మరి తాను అందులోనే వున్నా డట...

"దయ్యం- ఎర్రి దయ్యం"- అంటూ త్రుళ్లి పడి లేచాడు.

'ఏమిటా కేకలు' అని ఓ కేకపెట్టి మళ్లీ నిద్రిలో మునిగింది భార్య.

"పిల్లవాళ్లకు బళ్లో జీతాలు పెరిగాయి. వస్తువులకు బజార్లో ధరలు పెరిగాయి. చెల్లించాల్సిన పన్నులు పెరిగాయి. బ్యాంకులో రికార్డులు పెరిగాయి. ఆఫీసులో పని పెరిగింది. సంతానం సరేసరి. ఇంటివాడి అద్దె పెరిగింది. యిచ్చినవాడి దగ్గరల్లా అప్పులు పెరి గాయి." అనుకుంటూ కన్ను మూశాడు. కలలు-ఒకటే

కలలు-పాత భూతాలకీ, కలలకీ తాను ఆంజనేయదండకం చదివేవాడు. మరి యీ ఎర్రి భూతానికేం చదువుకోవాలో-

'యీ వ్యాధి ముదిరిందా? తుపాకి కాల్పులకి కూడా లొంగదు.' అన్నాడు మానేజరు.

'తన వ్యాధి ముదిరిపోయిందో? కాక-తుపాకి కాల్పులకన్నా కుదిరే దశలో వుందో?'

పాపం కోటినాద్దు కలల్ని కౌగలించుకుని ఆరాత్రింతా అల్లాగే పండుకున్నాడు.

♦ ♦ ♦ ♦

అమెరికా పెట్టే కేకలు మూడో యుద్ధానికో, నాలుగో యుద్ధానికో కోటినాద్దుకు తెలియదు. అమెరికా అప్పులకి ముప్పైత్తే భారతదేశం తటస్థంగా వుంటుందో చాదస్తంగా వుంటుందో తెలియదు. దేశీయ సంపద పెరగాలంటే పెట్టుబడిదార్లకు లాభాలు పెంచాలో? కార్మికులకు జీతాలు తగ్గించాలో? తెలియదు. అసలు అమెరికా కేకలు పెడుతోందనిగాని భారతదేశం ముప్పైత్తుతోందనిగాని ఎరగడు. చివరకు ప్రజలంటే పెట్టుబడిదార్లో సామాన్య జనమో ఎరుగడు. తాను 'ప్రజ'లోవాడో 'బ్యాంకి'లోవాడో ఎరగడు.

ఐతే యిప్పుడిప్పుడే కోటినాద్దు తల బ్యాంకి రికార్డుల్లోనించి బయటి ప్రపంచంలో జొరబడుతోంది.

పూర్వమైతే కాంగ్రెసువాళ్లుగనక జైల్లు వదిత్తే యిళ్ళకు, యిళ్లు వదిత్తే జైళ్లకు వెళ్లినట్లు బ్యాంకికీ, యింటికి మధ్య ఆసులో దారంలా తిరిగేవాడు. యిప్పుడల్లాకాదే! ఎఱ్ఱిదయ్యం ఎవర్నెవర్ని ఆవరించిందో, ఎలా ఆవరించిందో పరిశీలిస్తున్నాడు. ఆ రోజు మానేజరు చెప్పిన కొలత బద్దతో ప్రతివాణ్ణి కొలుస్తున్నాడు. మాటలో, చూపులో, మాసిన గడ్డంలో ఎఱ్ఱిదయ్యం అంతుకనుక్కొంటున్నాడు.

ఓ గొడ్లకాడ బుడ్డాడు గేదెమీద స్వారిదోల్తూ 'కాంగిరేసొచ్చిందిరా — సోదరా — కాటకం హెచ్చిందిరా' అని పాడటం విన్నాడు. ఇది ఎఱ్ఱిదయ్యం మహామేనని తేల్చుకున్నాడు.

యింకోసారి ఫ్యాక్టరీ కూలీలంతాచేరి 'యీ ధరల్లో యీయునిచ్చే చచ్చు రూపాయి ఏమూలకి? ఏదో ఒకటి తేల్చుకోవా' లనుకోవటం విన్నాడు.

యింకోచోట రైతులు "యిలా యింకా ఏడాది జరిగిందో - చచ్చాచమే. 'అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి' ఐతె ఎంతకాలం యీడుస్తాం. చేసుకోడానికి చేనేనా లేకపోతుంటే" అనుకొంటున్నారు.

'అబతేరెసివా అరటికాయమీాద పన్నురా— అదేమంటే ముడ్డిపూసమీాద తన్నురా—' అని రాగాల్దీస్తున్నాడు. ఓ గుఱ్ఱబ్బండీవాడు—

మరోసారి గుమస్తాలంతా 'యిక నెట్టవేమోయ్ — పన్నుమీద పన్ను — అన్నిటిమీద తెగ పన్నులామె, ధరలు చుక్కలుచూస్తుండె' అనుకోవటం వినిపించింది.

మధ్యరకం జనాభా 'ఆ! కాంగ్రెస్ కాంగ్రెస్ అనుకుంటే వచ్చింది. దాని మజా చూపించింది. తిరిగి పోయే రోజు కూడా దాపులోకి వచ్చింది. యిక కమ్యూనిజమన్నా వస్తే' అనుకొంటున్నారు.

ప్రతివాళ్లు ఎర్రిభూతం పట్టినట్లే మాట్లాడుతున్నారు. మానేజరు కొలతబద్దతో చూస్తే అంతా ఎర్రిభూతానికి గురయ్యేవాళ్లే. మరి తనగతేంగానూ - యింత జనాభా మధ్యలో ఆభూతాన్ని దరిజేరనీయకుండా తానొక్కడే ఏం చేయగలడూ.

కోటినాయ్డుకి పిచ్చెత్తినట్లౌతోంది. ఆఫీసుపని సరిగా సాగటంలేదు. మానేజరు అనుమానపు చూపులు చూస్తున్నాడు. సరకుల ధరలూ జీతమూ పోల్చి చూస్తోంటే సంసారంసాగే అవకాశాలు రోజురోజుకు సన్నగిల్లుతున్నట్లుంది. అలా అనుకుంటే మానేజరు పెట్టిన ఎర్రిభూతం భయం నిలువునా ఎదుట నిలబడుతోంది.

'ఆ భూతం పట్టినవాడు పనిచేయడు-సమ్మె చేస్తాడు.'

ఉద్యోగం వూడుతుంద. సంసారమంతా ఆక లితో చస్తుంది.

క్షణక్షణానా ఎర్రిభూతం పెరిగి భూగోళా న్నంతా చాపచుట్టలా చుట్టుకొస్తున్నట్టుగా వుంది. కాని దాన్ని అరికట్టడమెలాగో మరి ?

ఎంతో గొప్పవాడైన మేనేజరుకే 'ఆభూ తాన్ని, భయాన్ని పోగొట్టుకోడానికి ఆంజనేయ దండకం చదవాలా ? ఆగ్నేయ దండకం చదవాలా ? అంటే తెలి యలా. పైగా గుడ్లుతిప్పాడు. ఎగతాళనుకొని-నాగేశ్వర రావు నడిగితే 'గాంధేయ దండకం చదువుకో' మన్నాడు వెక్కిరింతగా.

♦ ♦ ♦

కోటినాయుడు జన్మకల్లా యీరోజు శివరాత్రి. తొలిసారిగా అడగాపెట్టాకుండా ఓపూట శెలవువచ్చి పడ్డది. తొలిసారిగా రేడియో వినబోతున్నాడు. స్థలమా? 'సత్య నిలయ' పార్కు. విషయమా ? తనని పరిపరి విధా లుగా వేధిస్తోన్న 'ఎర్రిభూతం'. బోధకుడా ? ఘనత వహించిన ప్రజాతంత్ర ప్రభుత్వంలో మహామాంత్రిక శ్రీ భూతాత్మగారు.

యీ సమాచారాన్నంతా యిముడ్చుకు వచ్చిన ఆ నోట్‌బుక్కును ఎత్తి ముద్దాడాలనుకున్నాడు. 'ఎంతని నేవర్ణింతును నోట్‌బుక్' అని ముఖారిలో కృతి

పాడాలనుకున్నాడు. కాని తనకంటే దిగువమెట్టులోగల బంటోత్ ఎదురుగా వుండటంతో అతని ఆనంద ప్రకటనకి అంతరాయం గలిగింది. ఆదుర్దాగా అందరిదగ్గరకూ వెళ్లాడు. నీవా? నీవా? అంటూ—

నోటీసే వచ్చినతరువాత పోకుండా వుండటమేలాగ? నోటీస్ పంపడంలోగల మానేజరు శ్రద్ధ ఎవరు రాలేదో చూడటంలో వుండదా?

అలా ఆర్చుకుని తీర్చుకొని అంతా బయలుదేరి వెళ్లేసరికి 'సత్యాలయ' పార్కు సాంతంగా నిండిపోయింది.

ఒక రేడియో అభిమాని అంటున్నాడు 'అబ్బా! నేను చచ్చేలోపల యింతజనం యింకెన్నడూ రారు.' అని—

యింత జనానికీ కారణం ప్రభుత్వ ప్రచార మహత్తేనట. ప్రభుభక్తి పరాయణులైన గొప్ప గొప్ప వాళ్ల శ్రద్ధాసక్తులేనట. ఫ్యాక్టరీ యజమానులంతా కూలీల్ని లారీల్లో తీసుకొచ్చి మరీ పార్కుకు వప్పగించిపోయారు. మున్సిపాలిటీవాళ్లు పనివాళ్లకు హాజరు పార్కులోనే వేస్తామన్నారట. పల్లెటూళ్లలో మునసబు కరణాలు తగుశ్రద్ధ తీసుకొని పెట్టివాళ్లనీ, హోంగార్డుల్ని యిచ్చి మరీ పంపారు. ఎలక్షన్లలో అనుభవాన్నంతా అమోఘంగా అప్లయి చేశారు. వచ్చినవాళ్లె వళ్లూ వెళ్లి

పోకుండా చుట్టూ పోలీసుల్నీ, హోంగార్డుల్నీ, కావలా పెట్టేశారు.

జనం యిసుకవేసినా రాలటంలేదు. సూది పడ్డా వినిపించేటంత నిశ్శబ్దంగా వుంది. అప్పటికే ఐదునిమిషాలు ఆలశ్యమవటంతో ఎనౌన్సరుకూడా లేకుండానే మహామంత్రులు ఉపన్యాసానికి ఉపక్రమించారు.

"ఓ రేడియో శ్రోతలారా! మీకందరికీ శ్రీ వీర హనుమంతుని ఆన-భేతాళమూర్తి ఆన-నాగురువు పాద మాన-అభివందనాలు. దేశకాల పరిస్థితుల్ని బట్టీ కామన్ వెల్తు నూతాౖలకు అనుగుణ్యంగానూ సరే-!"

"ఎర్రదయ్యం చానా గడుగ్గాయి. మొండిది. యిది వాయువేగ మనోవేగాలకంటే జోరుగా ప్రపంచాన్ని అల్లుకుపోతుంది?"

కోటినాద్దు గుండె గుభిల్లుమంది.

"యిది ప్రవేశించిన వెంటనే నరనరానా అల్లుకుపోతుంది. ఆ తర్వాత తుపాకులకుకూడ లొంగదని రుజువైపోయింది అదివరకే- అందుకనే అమెరికావాళ్లు ఆటంబాంబునల్లా అట్టేపెట్టుకొని మార్షల్ ప్రణాళికని ప్రయోగిస్తున్నారు."

కోటినాయుడు నిరాశతో గడ్డకట్టుకు పోయాడు.

రేడియో చెప్పుకుపోతోంది-"యిది ముఖ్యంగా బక్క-చిక్క-నవాళ్ళలో రక్తంలేని బలహీనుల్లో, త్వర

త్వరగా చొచ్చుకుపోతుంది. వాళ్ళలో యీ భూతాన్ని ఎదిరించగల దార్ఢ్యత వుండదు."

పార్కులో నిండిన జనంఅంతా అందరి మొగాలు చూస్తున్నారు. ఎవడికివాడికే అనుమానంవేసింది.

—"యిది బాగాతిని త్రేపుతూవుండే వాళ్ళ చాయలకూడా రాదు. వాళ్ళ ఉదరాల్ని చూసే మైలు దూరాన్నుంచే వెనక్కు తిరుగుతుంది. ప్రపంచమంతటిలోను అంతే. ఎర్రభూతాల్ని అలా హడలగొట్టగల శక్తిమంతు లైన మన బొజ్జన్నలకు మీా అందరితరఫున నా ధన్య వాదాలు."

పార్కులో బెంచీలమీాదతప్ప కూర్చోలేని నలుగురూ చప్పట్లు కొట్టారు. మగవాళ్లంతా ఆ నలుగురు శక్తిమంతుల్ని చూస్తున్నారు. ఈర్ష్య పడుతున్నారు. కోటినాథ్డు ఏమీతోచక వాళ్లనీ వీళ్లనీకూడ చూస్తు న్నాడు.

"ఈ భూతం ఏకాస్త చోటుదొరికినాసరే, ఆఖరికి తలమాసిన రకమైనాసరే ప్రవేశించి తీరుతుంది."

అక్కడ అంతా తల మాయటమేం? ఒళ్ళంతా మాసిన రకం. ఎగా దిగా చూచుకున్నారు. పోలీసులు మాత్రం ఒకళ్లకు తెలియకుండా ఒకళ్లు టోపీలు తీసి తలలు తడివి చూచుకున్నారు. తలమాసిన రకంవాళ్ళే.

పోలీసులు జరిమానాలకు జడిసి బయటకు కనవడేదేమీా మాయనీయరు, వాళ్ళకుండే మురికంతా తలల్లోనే.

'ఎర్రిదయ్యం చాలా ప్రమాదమయింది.' చెప్పింది. రేడియో —

''ఏమిటూ ప్రమాదం!" అడిగాడు నాగేశ్వర రావు.

"ఆగు! అదే తేల్తుంది,"అన్నాడు కోటినాయ్డు.

''యీా భూతపు రోగ చిహ్నాలు వినండి• 'ఆకలి–ఆకలి' అని అరుస్తుంటారు. ధరలు పెరిగిపోయాయి. అని కేకలు పెడతారు, 'పన్నులు తగ్గించాలి' 'జీతాలు పెంచాలి' అంటూ బజార్న పడతారు"చెప్పింది రేడియో.

"ఐతే మనమే'' అనుకున్నారు జనం.

''నేను ఎర్రిభూతాన్నా?'' అడిగాడు ప్రక్క–వాడు.

''హుష్ ! విననీవయ్యా'' విసుక్కున్నాడు కోటినాయ్డు.

ఎవడికివాడు అదే అడుగుతున్నాడు. అంద ర్లోను యిప్పటికి అనుమాన భూతం ప్రవేశించింది.

''ఆ భూతం అలా ఎందుకు కేకలు పెడ్తోందో తెలుసా ? అందర్నీ అలా తిండిలేని వాళ్లనిచేసి ఏకంగా పీక్కు–తినవచ్చనీ–అందుకనే మా ప్రభుత్వం ఉన్న వాళ్లకు

బాగా లాభాలుమేపి ఎర్రి దయ్యాన్ని ఎదిరించగల వాళ్లని తయారుచేస్తున్నాం. ఈ ఎర్రిభూతం చాలాచాలా ప్రమాదం'' చెప్పింది రేడియో—

"ఏమిటా్రి ప్రమాదం?'' అడిగాడు నాగేశ్వర రావు.

"ఓపికపట్టూ'' అన్నాడు కోటినాద్డు.

"ఐతే మనమెటూ ఆ భూతానికి చిక్కేవాళ్లమేగా'' అడిగాడు ప్రిక్కవాడు.

"హుశ్ ! వినసీవయ్యా బాబూ'' విసుక్కున్నాడు కోటినాద్డు.

"యీ భూతం రకరకాల కేకలు పెడ్తుంది. జనాన్నిబట్టి కేకలు మారుస్తుంది. యీ భూతం చాల మొండిదని యిందాకే చెప్పాను. యిది తన కోరికలు నెరవేరాలంటూ హఠమేసుకు కూర్చుంటుంది. అదే సమ్మె. ఇది 'జీతాలు పెరగాలి' అన్నదంటే, ఏమైనా సరే! పెరిగేదాక ఆ హఠం వదలదు.'

కోటినాద్డు అప్రియత్నంగా 'ఆఁ!? ఊ!' అన్నాడు. ఐతే యీ దయ్యం మన దైవం అన్నాడు ప్రిక్కవాడు.

"కామాలు'' అన్నాడు కోటినాయ్డు.

"ఎర్రభూతం మహామహా ప్రమాదం" చెప్పింది రేడియో.

"ఏమిటా ప్రమాదం?" అడిగాడు నాగేశ్వర రావు.

"ఏమిటో?" అన్నాడు కోటినాయుడు.

"అది ప్రమాదమైతే మనమూ ప్రమాదమే" అన్నాడు ప్రక్కవాడు.

"యీ కేకలు పెట్టేవాళ్ళంతా ఎర్రదయ్యాలే. యీ దయ్యాన్ని మీరంతా నాశనం చెయ్యండి. వీళ్లు ఒకళ్ళనొకళ్ళు 'కామ్రేడ్' అని పిలుచుకుంటారు. 'కామ్రేడ్' అన్న వాడినల్లా నాశనం చెయ్యండి."

కోటినాయుడికి నాగేశ్వరరావుని 'కామ్రేడ్' అని ఏడిపించాలని బుద్ధిపుట్టింది. అలా అనుకుంటూనే ఆప్యాయనంగా 'కామ్రేడ్' అన్నాడు. సిగ్గుపడి అందరి వంకా చూచాడు. అంతా అలాగే 'కామ్రేడ్' అని చూచుకుంటున్నారు.

"వీళ్ళ కేకలు ముఖ్యంగా గుర్తుంచుకోండి. పెట్టుబడిదారీ విధానం నశించాలి" అంటారు.

'అంటాం' అని గావుకేక పెట్టాడు ఓకూలి.

"భూమినంతా జాతిపరం చెయ్యాలి. 'దున్నే వాడికే భూమి' అంటారు."

"అనకేంచేస్తాం!" అన్నాడు ఓరైతు.

"—'ధరలు, పన్నులు తరగాలి. జీతాలు పెరగాలి!' అంటారు" అన్నది రేడియో.

"అనకపోతే చస్తాం" అన్నాడు కోటినాయ్డు ప్రక్కగుమస్తా.

పోలీసులు ఏదో అనబోయి సర్కిలునుజూచి పెదవులు నొక్కుకున్నారు.

"ఎర్రభూతం మహాప్రమాదం. మహామహా ప్రమాదం" చెప్పేసింది రేడియో.

"ఏమిటా ప్రమాదం" అడిగాడు నాగేశ్వర రావు.

"ఏమీలేదు" అన్నాడు కోటినాయ్డు.

"ఆ బెంచీలమీద వాళ్ళకు ప్రమాదం" అన్నాడు ప్రక్కవాడు.

"ట-ట-ట-" ఎర్రభూతం నశించుగాక— ట-ట-ట-? ఆగిపోయింది రేడియో."

జనంఅంతా కోలాహలంగా లేచారు.

'జీతాలు పెరగాలి' అన్నారు కూలీలు.

'అయితే ఎర్రభూతం వర్ధిల్లాలి' అన్నాడు నాగేశ్వరరావు. ఎర్రభూతాలు విజృంభించాయి. ఒకటే

కేకలు పెడుతున్నాయి. బెంచీలమీాద కూర్చున్న నలుగురి మీాదా కోరచూపులు చూస్తున్నాయి.

'అరుగో ఎర్రభూతాలు, పట్టుకోండి' అన్నాడు మేనేజరు.

'ఊఁ!' అన్నాడు పోలీసు ఆఫీసరు.

'నీవురా!' అన్నిడో కూలివాడు.

ముందు కూలీలు, రైతులు, గుమస్తాలు, విద్యార్థులు అన్ని దర్యాలు బజార్నపడ్డాయి. పట్నం హడలెత్తేటట్లు, మేడలు గింగుర్లెత్తేటట్లు కేకలు పెడుతున్నాయి.

ఉరిమిచూచాడు పోలీసు ఆఫీసరు.

పోలీసులు మాట్లాడకుండా మనస్సులు జనంలో వదిలివేసి దిట్టంగా అస్టేషన్‌లో నుంచున్నారు.

హోంగార్డులు ముందు కో అడుగు వెయ్యాబోయి వెనక్కు ఏడడుగులు వేశారు.

'పోలీసుల సమ్మె' అన్నారు షాహుకార్లు.

పోలీసుల చేతగానితనానికి తిట్టుకుంటూ సర్కిల్ గారి టెలిఫోను మిలటరీకోసం ప్రార్థనలు చేస్తోంది.

మరచిపోయాను. ఇంతకూ మన కోటినాయ్డు ...ు? ఆ మహాజన సముద్రంలో అతనూ ఓనీటి